# భూమిమీద కుమారుని యొక్క దైవత్వాన్ని బైబిలు పదాలు వెలిబుచ్చుతాయి

దేవుడు మానవ జాతిని సృజించిన తరువాత ఒకానొక సమయంలో, కొంత ఘోరమైన తప్పు జరిగింది. ఆది స్త్రీ పురుషులు తమకు అనుకూలమైన మార్గమును కోరుకొని, కాపుదలతో కూడిన దేవుని హెచ్చరికలను నిర్లక్ష్యపెట్టారు. ఆ పాపము దైవ సహవాసాన్ని కోల్పోయేలా చేసింది, మరియు వారిమీదికి పాపము మరణ భీతిని తెచ్చింది. దేవునికిని ఆదాము హవ్వలకును మధ్య ఏర్పడిన అగాధం విశాలమైనదియునయ్యింది. తత్ ఫలితాలు విస్తృతంగా వ్యాపించాయి: కడకు అవి మనలను కూడా తాకాయి. నూనె (గనుల) త్రవ్వకంలోని గొలుసు యొక్క ప్రతి లింకు నూనెతో ఎలా తడుస్తుందో అలాగే, మానవ చరిత్రలోని ప్రతి తరమువారును పాపముతో సంబంధం కలిగినవారై దానిలో మునిగిపోయారు. అది తొలిగించబడకపోతే, మరణంతో నశించేవారు (రోమా 5:12). దేవునికి దూరమై లోకమందు దేవుడు లేనివారమైయుంటిమి (ఎఫెసీ. 2:12). మన పక్షంగా దేవుడు కార్యాన్ని జరిగించియుండక పోయినట్టయితే, అందరం ఏకముగా నశించిపోయి ఉండేవారమే.

నమ్మ శక్యముకానంత ప్రేమ,  కనికరము, కృపలో దేవుడు స్వయంగా లోకానికి అవతరించాడు! ఆయన ఆ అగాధాన్ని దాటాడు. ఆయన వంతెనను నిర్మించాడు. దాని పొడవు, వెడల్పు, ఎత్తు, లోతు యొక్క కొలతలేనంతగా ఆయన కార్యాన్ని జరిగించాడు. ఆయన చేసింది ఎదురు చూడనిది మాత్రమే కాదు; దానిని పొంద మనం అనర్హులం కూడా. ఎంతటి మహిమాయుక్తమైన, ఆనందదాయకమైన, ఉత్సాహమును కలిగించేది శుభవార్త! మరోవైపు, దానిని అపార్థం చేసికొనడం ఎంత సులభం! ఈ పాఠంలో మన ముఖ్య ఉద్దేశం మన గ్రహింపును అధికం చేసికొంటూ మన కొరకు దేవుడు ఏమి చేశాడో దానిని గూర్చిన అభినందనను పెంచుకొనడమే.

పాత నిబంధన యొక్క అనేక వాగ్దానాలు, మరియు ప్రవచనాలు దేవుని మెస్సీయా యొక్క అవతరణకు సంబంధించినవే. వీటన్నిటియొక్క ఔన్నత్యం యేసు అవతరణయందు కన్పిస్తాయి. యోహాను యొక్క రచనలతో క్రొత్త నిబంధన ముగించే సమయానికి, యేసు దేవుని కుమారుడు అని మాత్రమేగాక, ఆయన కుమారుడైన దేవుడు అని కూడా అటు సంఘానికిని, యిటు లోకానికిని బయలుపరచబడింది (యోహాను 1:1–14; 20:26–31).

## "దేవుని కుమారుడు"

పాత నిబంధనలోగాని, క్రొత్త నిబంధనలోగాని "దేవుని కుమారుడు" అనే ప్రయోగానికి దేవుడనే భావన తప్పక రావలసిన అవసరం లేదు. "మీరు మీ దేవుడైన యెహోవా యొక్క కుమారులైయున్నారు" అని మోషే ఇశ్రాయేలీయులను సంబోధించాడు. వారు "దేవుని కుమారులని" పిలువబడ్డా, తాము దైవికమైన జీవులుకారని ఇశ్రాయేలీయులకు తెలుసు. "సమాధానపరచువారు" "దేవుని కుమారులై" యుందురని ప్రభువైన యేసు క్రొత్త నిబంధనలో అన్నాడు (మత్తయి 5:9). ప్రభువు యొక్క ప్రతిపాదనను బట్టి సమాధాన పరచేవాడు దేవుడనే తలంపు ఎవనికీ రాదు. యిలాటి అనేక ఉదాహరణలలో, "దేవుని కుమారుడు (లు)" అనే పద ప్రయోగం క్రొత్త నిబంధనలోనే గాని పాత నిబంధనలోనేగాని దేవుడు అనే అర్థాన్ని కలిగియుండదని, యిలాటి అనేక ఉదాహరణలను మనం చూస్తాం. అయితే దానికి ఒకే ఒక మినహాయింపు – యేసుకు అది వర్తింపజేసినప్పుడే – అది మహా ఘనమైనది.

అక్కడ కూడా, ఆయన జీవిత దినాలలో ఆయనను గురించిన వర్ణనలు దైవత్వాన్ని మనస్సులో ఉంచుకొని చేయలేదని మనం తెలుసుకోవాలి. ఇశ్రాయేలీయులకు తమ చరిత్ర దేవుని మెస్సీయాలచే నిర్మితమైందని తెలుసు. "మెస్సీయా" అంటే "అభిషిక్తుడు లేక ఎంపిక చేయబడినవాడు" అని అర్థం. తన జనులను నడిపించడానికిని, భద్రపరచ డానికిని అనేకమంది నాయకులను, రాజులను దేవుడు అభిషేకించాడు. కొన్ని సార్లు వారు "దేవుని కుమారులని" పిలువబడ్డారు (కీర్తన. 89:20–29; 2 సమూ. 7:11బి–16). వాస్తవంగా, ఇశ్రాయేలు జనాంగాన్ని ఏకముగా, నిర్గమ. 4:22 మరియు హోషేయ 11:1 ప్రకారం దేవుని కుమారుడని పిలువబడ్డారు.

ఈ విధంగా, హెబ్రీ/ఇశ్రాయేలు/యూదుల మనస్సుల్లో "దేవుని కుమారుడు" అనే పదానికి లోతైన ప్రాధాన్యత ఉండేది. ఇశ్రాయేలీయులు ఆయన ఎన్నుకున్న ప్రజలు. వారు ఆయన కుటుంబ సభ్యులు. ఆయన అభీష్టం ప్రకారము వారు ఉపకారాలను పొందినవారు. "దేవుని కుమారుడు"గా ఇశ్రాయేలుకు ప్రశస్తమైన పరంపర ఉంది. "దేవుని కుమారులుగా" వారి నాయకులును, రాజులును యెహోవాచేత అభిషిక్తులని భావింప బడ్డారు.

బాప్తిస్మమిచ్చు యోహాను తన పరిచర్యను ప్రారంభించినప్పుడు, తాను మెస్సీయాను కానని మత సంబంధులైన అధికారులకు అతడు వెంటనే సూచించాడు. అయితే, ఆయన కొరకు మార్గం సిద్ధపరచుతున్నట్టు అతడు చెప్పుకున్నాడు. యేసును మెస్సీయాయని యోహాను ఎన్నడును పిలువలేదు, కాని తన వెనుక వచ్చుచున్న వాడు తనకంటే ఎంతో గొప్పవాడని – తన కంటె ముందటివాడని అతడు ఉద్ఘాటించాడు. అతని ప్రతిపాదనలు యేసు యొక్క మెస్సీయా తత్వాన్ని (మెస్సీయా షిప్పును) నిక్షిప్తం చేసి, ఆయన ప్రభుత్వాన్ని (లార్డ్‌షిప్పును) స్థాపిస్తున్నాయి (మత్తయి 3:1–3; యోహాను 1:15, 19–23, 30).

## “రాజు”

గనుక, తన బాప్తిస్మం తదుపరి యేసు తన పరిచర్యలో ప్రవేశించినప్పుడు, యూదా సమకాలికులైన అనేకులచేత అతడు రాజరికపు పదాలతో చూపించబడినప్పుడు ఆశ్చర్యపడనక్కర లేదు. కొందరు, ఆయనను గొప్ప ప్రవక్తగా నమ్మి, రాజుగా ఆయనను చేయ బూనారు (యోహాను 6:14, 15). “ప్రభువు పేరట వచ్చు రాజు స్తుతింపబడును గాక; ...!” అని యితరులు కేకలు వేశారు (లూకా 19:38; కీర్తన. 118:26ను కూడా చూడు).

యేసు యొక్క జీవితాన్ని, ఆయన పరిచర్యను రాజరికపు యొక్క కాంతి ఆవరించి యుందని కొందరు అన్యజనులు ఎరిగియున్నారు. ఆయన జనన సమయంలో, తూర్పు దేశపు జ్ఞానులు పర్షియా లేక అరేబియానుండి అన్యజనులలోని జ్ఞానులు, “యూదులకు రాజుగా” జన్మించినవాడెక్కడ అంటూ వెదకుతూ వచ్చారు (మత్తయి 2:1, 2). యేసు యొక్క చివరి గడియలలో, రోమా అధిపతియైన పిలాతు యేసు యొక్క కీర్తిని గూర్చి అధికమైన ఆసక్తితో, మెస్సీయాగాను, రాజుగాను, దేవుని కుమారుడుగాను ఆయనను గుర్తించాడు (మత్తయి 26:63, 64; యోహాను 18:37). యేసు సిలువవేయబడినప్పుడు, ఆయన సిలువపై ఒక విలాసము వ్రాసి ఉంచనాజ్ఞాపించాడు: “నజరేయుడగు యేసు యూదులకు రాజు” (యోహాను 19:19) అని అది వ్రాయబడింది.

## “మెస్సీయా”

ఆయన జీవిత కాలంలో, యేసు – దేవుని అభిషిక్తుడగు రాజు మరియు కుమారుడు – “మెస్సీయా”గా కొంత మంది అన్యజనులచేతను, అనేకమంది యూదులచేతను చూడబడ్డాడు. యేసుకు ఈ బిరుదులను ఇచ్చి, లేక ఈ పాత్రలను ఆయనకు ఆరోపించగా, ఆయన స్వయంగా వాటిని అంగీకరించాడు (మత్తయి 16:16; యోహాను 1:49). ఏది యెలాగున్నా, యేసును మెస్సీయాయని బాప్తిస్మమిచ్చు యోహాను ఎన్నడు ఎలా పిలువలేదో, తన పరిచర్య కాలంలో అలాగే మెస్సీయాగా తాను గుర్తింపబడదానికి ఆయన వెనుకాడినట్టున్నాడు. ముందుకు సాగవలసిన పరిచర్య విషయంలో ఆయన సొంత “కాలమాన పట్టిక”ను బట్టి జరిగియుండవచ్చు (మత్తయి 16:20; 26:18; యోహాను 2:4; 7:6; 8:20; 17:1), లేదా ప్రవచింపబడిన మెస్సీయాను గూర్చిన యూదా జనుల యొక్క అపార్థాలు ఆయనకు వర్తింపజేయ పడకూడదనే ఉద్దేశంతోనైనా అలా జరిగించి యుండవచ్చు. అంతేగాని తాను “మెస్సీయాననే ఆలోచన” లేనందున మాత్రం అలా జరుగలేదు.[1]

యేసును వర్ణించడానికి ఉపయోగింపబడిన ఈ పద ప్రయోగాలు యేసు దేవుడై యున్నాడనే తప్పనిసరి భావంతో ఉపయోగింపబడినట్లు భావించనక్కరలేదు. వాస్తవంగా, యేసు దేవుడనే సత్యం యేసునుండి వచ్చినది కాక, ఆయన పునరుత్థానం తరువాత “అనుమానించే” తోమా, యేసు యొక్క పవిత్రమైన దేహాన్ని తాకి చూచి, “నా ప్రభువా నా దేవా” అనే అంతవరకు నిర్ణయించబడలేదు (యోహాను 20:28). క్లైమాక్స్ వచ్చేసింది.

పునరుత్థానపు విజయం నిశ్చయమయ్యింది. యేసు యొక్క సంపూర్ణ దేవత్వం స్థాపించ బడింది. యేసు దేవుడైయున్నాడు!

సూచనలు

[1]John Bright, *The Kingdom of God* (Nashville: Abingdon Press, 1953), 198-99.

---

## "వాక్యము"

ఖడ్గముకంటె కలము బహు శక్తిగలదైయున్నట్టు చరిత్ర తరచుగా రుజువు చేసింది. మాటలు సామ్రాజ్యాలను ఊగిసలాడించాయి, యుద్ధ సన్నాహాలు జరిగించిన జనుల స్వాతంత్ర్యాన్ని భద్రపరచాయి. చరిత్ర యొక్క గమనాన్ని చురుకుగా మరలించాయి.

గ్రీకు దేశస్థులకు "వాక్యము" అనే దానికి మూడు పదాలున్నాయి. ఒకదానికి స్వరము యొక్క శబ్దము అని, మానసిక స్థితిని బయలుపరచే శబ్దము అని, మూడవది మన లేఖన భాగంలోనిది. లోగోస్ అనేది గ్రీకు క్రొత్త నిబంధన గొప్ప పదాల్లో ఒకటి. లోగోస్ అనేది – వ్యక్తపరచే ఆలోచన మరియు జ్ఞానము అనేవాటిని సమ్మేళనం చేస్తుంది. వాక్యము భావనను లేక ఉద్దేశాన్ని రూపొందిస్తుందని దాని భావం. సంపన్నమైన ఈ పదాన్ని ఆంగ్లంలోనికి తర్జుమా చేయడం అంత సులభం కాదు. మోఫట్ దీన్ని తర్జుమా చేయకుండ. "ఆదియందే లోగోస్ ఉండెను, లోగోస్ దేవుని యొద్ద ఉండెను, లోగోస్ దేవుడైయుండెను" అని యోహాను 1:1ని భాషాంతరం చేశాడు.

వాక్యముగా, క్రీస్తు దేవుడైయుండి, కంఠధ్వనిగా అయ్యాడు. "పూర్వకాలమందు నానాసమయములలోను నానావిధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను" (హెబ్రీ. 1:1, 2). ఇక మీదట మానవ ప్రవక్తలు దైవ సందేశాన్ని క్రమముగా విప్పరు. క్రీస్తు ద్వారా, దేవుడు నూతనమైనదియు జీవముగలదియునైన భాషలో క్రీస్తు జీవితం అనే భాషలో నరునితో మాట్లాడుతున్నాడు.

వాక్యముగా, క్రీస్తు దేవుడైయుండి దృశ్యుడయ్యాడు. దేవుని వాక్యముగా, క్రీస్తు దేవుని యొక్క మనస్సును హృదయాన్ని వర్ణిస్తున్నాడు లేక చిత్రిస్తున్నాడు. మర్మమైయున్న, సర్వశక్తుడైయున్న, అపారమైన, గంభీరమైయున్న దేవుని ఆయన తెలియపరచుతున్నాడు. విశ్వాన్ని అధిగమించియున్న దేవుని మానవుని కొరకు భూమిమీద సమీపించిన వానిగా చేశాడు.

క్రీస్తు యొక్క 100 రూపచిత్రాలు
హెన్రీ గారియపీ